ఎంత కష్టమచ్చినా చదువు ఆపొద్దు

మాట్లాడుతున్న బాలల హక్కుల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్

ఎదులాపురం, డిసెంబర్ 17: ఎంత కష్టమొచ్చినా చదువును మధ్యలో ఆపివేయవద్దని, పిల్లల కోసం ప్రత్యేక రక్షణ చట్టాలున్నాయని జిల్లా బాలల హక్కుల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్ సూచించారు. మంగళవారం ఆదిలాబాద్ పట్టణంలోని బంగారిగూడలోని మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, కళాశాలలో షూర్ ఎన్జీవో ఆధ్వర్యంలో బాల్యవివాహాలు, బాల కార్మికుల నిర్మూలన కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీవో రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, బాల్యవివాహాలకు తల్లిదండ్రులు, బంధువులు ఇబ్బంది పెడితే 1098 హెల్ప్‌లైన్ నంబర్‌లో సంప్రదించాలని సూచించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మహిళా సాధికారత జిల్లా కోఆర్డినేటర్ పవర్ యశోద, సఖీ కేంద్రం నిర్వాహకురాలు సరస్వతి, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ సతీశ్, సీడీపీవో వనజ, ప్రిన్సిపాల్ పరిహిన్ సుల్తానా, షూర్ ఎన్జీవో డిస్ట్రిక్ కోఆర్డినేటర్, ఫీల్డ్ సూపర్‌వైజర్ తోట సుమలత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ నిర్మల, విద్యార్థులున్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ఖానాపూర్, డిసెంబర్ 17: పట్టణంలోని శివాజీనగర్ కాలనీకి చెందిన అమరవేని రమణగౌడ్ తండ్రి ఇటీవల మృతి చెందగా మంగళవారం ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకుడు కే.హెచ్ ఖాన్ తండ్రి అనారోగ్యంతో బాధపడుతుండగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట నాయకులు గౌరికర్ రాజు, రాజగంగన్న, ఖలీల్, మెహ్రాజ్, సుమన్, ప్రదీప్, వాల్‌సింగ్ తదితరులున్నారు.

ఖానాపూర్ రూరల్, డిసెంబర్ 17: ఖానాపూర్ మండలంలోని గొసంపల్లె గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కరిపె దయాకర్ అమ్మ కరిపె రాజవ్వ అనారోగ్యంతో మృతి చెందగా, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట చైర్మన్ అమంద శ్రీనివాస్, తుదిగేని రాజలింగం, నామెడ ధర్మరాజు, గ్రామస్తులున్నారు.

జూనియర్ కళాశాలలో అల్పాహారం

ఇచ్చోడ, డిసెంబర్ 17 : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. విద్యార్థుల మధ్యాహ్న భోజన ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని కళాశాల ప్రిన్సిపల్ బీ శంకర్, జీజేఎల్ఏ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, అధ్యాపకులు విద్యార్థులకు మధ్యాహ్నం అల్పాహారం ఇవ్వడానికి నిర్ణయించారు. ఇక్కడ డీఐఈవో రవీందర్ కుమార్, అధ్యాపకులు ప్రభాకర్‌రెడ్డి, సోమన్న,గోవర్ధన్,రాజేశ్వర్, బాలాజీ,నాగభూషణ్, భాస్కర్, శ్రీనివాస్, మాధవి, విద్యార్థులున్నారు.

ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలి

దస్తురాబాద్,డిసెంబర్17 : సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మండల పీఆర్టీయూ–టీఎస్ శాఖ అధ్యక్షుడు వెంకట నరసింహారావు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో కొన్ని రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మె దీక్ష శిభిరానికి మంగళవారం వెళ్లి పీఆర్టీయూ –టీఎస్ శాఖ తరఫున మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమగ్ర శిక్ష ఉద్యోగులకు ప్రభుత్వంలో విలీనం చేసి టైం స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల పీఆర్టీయూ ప్రధాన కార్యదర్శి వెంకట నారాయణ, సీఆర్పీలున్నారు.

గంజాయిని పూర్తిగా రూపుమాపాలి

ఎదులాపురం/బోథ్, డిసెంబర్ 17: బోథ్ సర్కిల్ పరిధిలో గంజాయిని పూర్తిగా రూపుమాపడానికి చర్యలు తీసుకోవాలని ఎస్పీ గౌస్ ఆలం ఆదేశించారు. మంగళవారం బోథ్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన కే వెంకటేశ్వర్ రావ్ ఆదిలాబాద్‌లోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ గౌస్ ఆలంను మర్యాదపూర్వకంగా కలిసి, మొక్క అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, గంజాయి పండించడం, అమ్మడం, తాగడం జరుగకుండా చూడాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు చోటు లేకుండా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, సీసీ దుర్గం శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతితో బాధ్యతలు పెరుగుతాయి

ఎదులాపురం, డిసెంబర్17: ఉద్యోగోన్నతితో బాధ్యతలు పెరుగుతాయని ఎస్పీ గౌష్ ఆలం అన్నారు. జిల్లా పోలీసు సాయుధ దళంలో అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న అనుముల ఆశన్న రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగోన్నతి పొందారు. పోలీసు కార్యాలయంలో ఎస్పీని కలిసి మొక్క అందజేశారు. ఎస్పీ రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆశన్న భుజంపై ఉద్యోగోన్నతి చిహ్నాంను అలంకరించి అభినందించారు. ఇక్కడ సీసీ దుర్గం శ్రీనివాస్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ వెంకటి, సిబ్బంది ఉన్నారు.

కలప పట్టివేత

ఇచ్చోడ, డిసెంబర్ 17 : సిరికొండ మండలంలోని బోరింగ్ గూడ గ్రామం నిల్వ ఉంచిన టేకు దుంగలను మంగళవారం పట్టుకున్నారు. టాస్క్‌ఫోర్స్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావ్ పాటిల్ ఆదేశాల మేరకు బోరింగ్ గూడ గ్రామంలో సోదాలు చేశామన్నారు. గ్రామానికి చెందిన కినక గంగాప్రసాద్, కినక భీంరావ్, కినక అర్జున్, గుండాల గ్రామస్తుడు అర్షద్ కలిసి అక్రమంగా అడవిలో టేకు చెట్లు నరికి తీసుకొచ్చి నిలువ చేశారన్నారు. లభించిన రూ.2 లక్షల విలువైప టేకు దుంగలను జప్తు చేసుకొని ఇచ్చోడ ప్రభుత్వ టింబర్ డిపోకు తరలించినట్లు పేర్కొన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ దాడిలో డిప్యూటీ ఆర్వోలు గీరయ్య, కవిత, సిరికొండ ఏఎస్ఐ రమేశ్, ఎఫ్ఎస్‌వో మంజూర్ పాష, బీట్ అధికారులు సజన్‌లాల్, శ్యాంసుందర్, కలెందేర్, ఆడె సంతోష్, ప్రవళిక, హీరాలాల్, చరణ్ సింగ్, అవినాశ్, రాథోడ్ సంతోష్, ఆత్రం విజయ్, పోలీస్ బ్లూకోల్ట్ సిబ్బంది, బేస్ క్యాంపు సిబ్బంది ఉన్నారు.

పోలీసుల అదుపులో పారిశుధ్య కార్మికులు

బోథ్, డిసెంబర్ 17 : చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా బోథ్ మేజర్ గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. మండల పారిశుధ్య కార్మికుల సంఘం అధ్యక్షుడు గంగయ్య, భూమన్న, దశరథ్, అడెల్లు, బానయ్యను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

పెండింగ్ కేసులను పరిష్కరించాలి

జైనథ్, డిసెంబర్ 17 : జనథ్ పోలీస్ సర్కిల్ పరిధిలోని జైనథ్, బేల, భీంపూర్ మండలంలోని పోలీస్ స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరం పరిష్కరించాలని ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. డీఎస్పీకి ఎస్ఐ వీ పురుషోత్తం పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో రూరల్ సీఐ సాయినాథ్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

'డిప్యుటేషన్ రద్దు చేయకుంటే సర్వే బహిష్కరిస్తాం'

నార్నూర్,డిసెంబర్17: గుండా పంచాయతీ కార్యదర్శి అక్రమ డిప్యుటేషన్‌ను రద్దు చేసే వరకు ఇందిరమ్మ సర్వేను బహిష్కరిస్తామని నార్నూర్ మండల పంచాయతీ కార్యదర్శులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జవహర్‌లాల్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఇక్కడ పంచాయతీ కార్యదర్శులు శేఖర్, నీరజ్, కాశీరామ్, శ్రీనివాస్, రాంసింగ్, రాజన్న, రూప్‌దేవ్, నెహ్రూ, దినేష్, అవినాష్, రాధిక, స్నేహ, మమత, అఖిల్, రవి, శంకర్, విజయ్ తదితరులున్నారు.

ఇచ్చోడ(సిరికొండ) : సిరికొండలో అంబేద్కర్ చిత్రపటానికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తాంసిలో..

ఇచ్చోడ(సిరికొండ) : ఇచ్చోడలో ..

లగచర్ల రైతులను విడుదల చేయాలి

- జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకుల నిరసన
- కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై అంబేద్కర్ విగ్రహాలకు వినతి

లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు మంగళవారం జిల్లా వ్యాప్తంగా నిరసన తెలిపారు. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాలు సమర్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. రైతులపై అక్రమంగా కేసులు పెట్టి థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైల్లో బంధించారన్నారు. రైతులపై కేసులు ఎత్తివేసి విడుదలచేయకపోతే పెద్దఎత్తున నిరసనలు నిర్వహిస్తామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు.

ఇచ్చోడ(సిరికొండ), డిసెంబర్ 17 : సిరికొండలో బీఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు సూర్యకాంత్ రోహిదాస్, విజయ్ కుమార్, నాయకులు మల్లేశ్, విజయకుమార్, సునీల్, ప్రకాశ్, మల్లారెడ్డి, అజ్గర్, బాబు, మూస, రాజు, మల్లే, సూర్యకాంత్, ప్రభాకర్, గంగన్న, నారాయణ, నర్సయ్య, నారాయణ, నర్సింహులు పాల్గొన్నారు.

ఇచ్చోడలో బీఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, ఎంపీటీసీ గాడ్గె సుభాష్, సర్పంచ్ పాండురంగ్, మహేందర్, సాబీర్ పాల్గొన్నారు.

తాంసి, డిసెంబర్ 17 : తాంసి మండల మాజీ కన్వీనర్ కృష్ణ రత్న ప్రకాశ్, ముఖ్య నాయకులు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాలు సమర్పించారు. ఇక్కడ మండల ప్రధాన కార్యదర్శి గంధం వెంకటరమణ, నాయకులు వినోద్ రెడ్డి, అశోక్, ఉత్తం, నాగారెడ్డి, నర్సింగ్, లక్ష్మీపతి తదితరులున్నారు.

బోథ్, డిసెంబర్ 17 : కేటీఆర్ పిలుపు మేరకు, ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశాల ప్రకారం బోథ్‌లో బీఆర్ఎస్ శ్రేణులు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. సొనాల మండల కేంద్రంలో సైతం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్, డిసెంబర్17 : కేటీఆర్ ఆదేశాల మేరకు మంగళవారం బజార్‌హత్నూర్ మండల బీఆర్ఎస్ నాయకులు మండల కన్వీనర్ కానిందె రాజారాం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైల్లో నిర్బధించడం సిగ్గుచేటన్నారు. రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ నాయకులు చిల్కూరి భూమయ్య, చట్ల వినిల్, లక్ష్మణ్, అరుణ్, సాయిచైతన్య, జనార్దన్, విద్యాసాగర్, ప్రభు, బలిరాం, శరత్, తదితరులున్నారు.

భీంపూర్, డిసెంబర్17: లగచర్ల ఘటనకు నిరసనగా మంగళవారం భీంపూర్ మండలం అర్లి(టీ), నిపాని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు సమర్పించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కుమ్ర సుధాకర్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ మేకల నాగయ్య, నాయకులు మార్నెట్టి అనిల్, లింబాజీ, జహీర్ అహ్మద్, జి.నరేందర్, మల్లెల స్వామి, కల్చాప్‌యాదవ్, బొంత నితిన్, ధరంసింగ్, రాజన్న, రహూఫ్, లస్మన్న ,ఉత్తంరాథోడ్, రవీందర్ తదితరులున్నారు.

రేవంత్‌రెడ్డి అరాచకాల నుంచి రైతులను కాపాడాలి

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 17 : తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలపై జరుగుతున్న అణచివేతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరాచకాల నుంచి లగచర్ల రైతులను కాపాడాలని నిర్మల్‌లో బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా నిర్మల్ పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త రాంకిషన్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు మారుగొండ రాము మాట్లాడుతూ, భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తుందన్నారు. ముఖ్యంగా దళిత గిరిజనులు ఈ రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు తీవ్రంగా గురవుతున్నారన్నారు. పేద గిరిజన రైతులు సాగు చేసుకుంటున్న భూములను బలవంతంగా లాక్కొని వారిని రోడ్డున పడేసే కుట్ర జరుగుతుందన్నారు. రైతులపై పెట్టిన కేసులను వెంటనే కొట్టివేయాలని లేకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సుభాష్ రావు, జీవన్ రెడ్డి, టీఎల్ఎన్ చారి, రిజ్వాన్, పూదరి నరహరి, గండ్రత్ రమేశ్, నహీం, సుశీల్, జాదవ్ శ్రీనివాస్ తదితరులున్నారు.

బోథ్ : అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

బజార్‌హత్నూర్‌లో..

లగచర్ల రైతులపై పోలీసుల దౌర్జన్యం వీడాలి

నార్నూర్,డిసెంబర్17: కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో లగచర్ల రైతులపై పోలీసుల దౌర్జన్యం వీడాలని నార్నూర్ సహకార సంఘం చైర్మన్ ఆడే సురేశ్ డిమాండ్ చేశారు. లగచర్ల రైతులపై అక్రమ కేసులు, థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధినందుకు నిరసనగా మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతును రాజుగా చేయాలనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సీఎం రేవంత్‌రెడ్డి రైతులను జైలు పాలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాథోడ్ విష్ణు,మాజీ ఎంపీటీసీ రాథోడ్ రమేశ్, పట్టణాధ్యక్షుడు ఫిరోజ్‌ఖాన్, నాయకులు రాథోడ్ సుభాష్, రాథోడ్ రమేశ్వర్, షేక్ ముక్తార్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అలంఖాన్, షేక్ మసూద్, రాథోడ్ గణేశ్ తదితరులున్నారు.

రైతులను వెంటనే విడుదల చేయాలి

తలమడుగు, డిసెంబర్ 17 : లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశాల మేరకు తలమడుగు మండలం సుంకిడి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ తోట వెంకటేశ్ మాట్లాడుతూ, రైతన్నల చేతులకు బేడీలు వేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ విధానాలకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మొట్టె కిరణ్ కుమార్, అభిరామ్ రెడ్డి, అబ్దుల్లా, మగ్గిడి ప్రకాశ్, సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతులపై కేసులను ఎత్తేయాలి

ఖానాపూర్, డిసెంబర్ 17: లగచర్ల గిరిజన రైతలపై నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేసి విడుదల చేయాలని ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయం నుంచి పాత బస్టాండు వరకు పెద్ద సంఖ్యలో బైక్ ర్యాలీ తీశారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విలేకరులతో వారు మాట్లాడుతూ, లగచర్ల గిరిజన రైతులపై అక్రమ కేసులు పెట్టి వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండించారు. లగచర్ల ఘటనలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలనలకు పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడుతున్నాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పట్టణ, మండలాధ్యక్షులు గౌరికర్ రాజు, రాజ గంగన్న, నాయకులు ఖలీల్, ప్రదీప్, సుమీత్, సుమన్, శ్రావణ్, రమేశ్, మల్లేశ్, వాల్‌సింగ్, షఫీ, లాజర్, తిరుమలేశ్, శ్రీనివాస్, గజేందర్, దివాకర్, మహిపాల్, ప్రణీత్, అజయ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

భైంసా, డిసెంబర్, 17: కాంగ్రెస్ ప్రభుత్వం లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. భైంసా బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించి, మాట్లాడారు. రైతుల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీయాలన్నారు. ఇందులో బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ నాయకులు విలాస్ గాదేవార్, డాక్టర్ కిరణ్ కొమ్రేవార్, లోలం శ్యాంసుందర్, గంగాధర్, ధరశథ్, దత్తు, మోహన్, విట్టల్, తదితరులున్నారు.

గుడిహత్నూర్, డిసెంబర్ 17: గుడిహత్నూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి ఆందోళన చేపట్టారు.

రైతులపై రాష్ట్ర ప్రభుత్వ తీరు సరికాదన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జి తిరుమల్‌గౌడ్, నాయకులు సంజీవ్ ముండె, భీంరావ్, సంగ ఆశన్న, బేర దేవన్న, తెలంగే మాధవ్, ఆవుల రమేశ్, రవి నాయక్, మాధవ్ కెంద్రె, తగరే ప్రకాశ్, దిలీప్, ఆడె గుణవంత్‌రావ్, రాము పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ దౌర్జనాన్ని ఆరికట్టాలి

ఉట్నూర్, డిసెంబర్17: కాంగ్రెస్ ప్రభుత్వం లగచర్ల రైతులపై దౌర్జనాన్ని ఆరికట్టాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఉట్నూర్‌లోని ఐబీ చౌరస్తా వద్ద నిరసన తెలిపి, అంబేద్కర్ విగ్రహానికి వినతపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ పంద్రా జైవంత్‌రావు మాట్లాడుతూ, లగచర్ల పేద గిరిజన, దళిత రైతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి రైతన్నలపై కేసులు ఉపసంహరించుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎండీ సలీముద్దీన్, భరత్‌చౌహాన్, భారత్, కాటం రమేశ్, ధరణి రాజేష్, మహేందర్, అలీముద్దీన్, సత్తి, శ్యామ్, సత్యం, సురేశ్, యాదవ్ సాజిత్‌తోపాటు తదితరులున్నారు.

రైతులపై కేసులు హేయమైన చర్య

ఇంద్రవెల్లి, డిసెంబర్17 : లగచర్ల రైతులపై ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడం హేయమైన చర్య అని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మారుతిడోంగ్రే పటేల్ అన్నారు. లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులకు నిరసనగా కేటీఆర్ పిలుపులో భాగంగా ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లగచర్ల రైతులపై ప్రభుత్వం అక్రమ కేసులను బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అబ్దుల్ అజ్జద్, బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ షేక్ సుఫియాన్, మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు మిర్జా జిలానీబేగ్, మాజీ ఎంపీటీసీ మడావి భీంరావ్, మాజీ ఉపసర్పంచ్ గణేశ్ టేహేరే, బీసీ సెల్ మండలాధ్యక్షుడు రాంనివాస్, బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి ధన్‌రాజ్, నాయకులు పాల్గొన్నారు.

ఖానాపూర్: అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న భూక్యా జాన్సన్ నాయక్

ఉట్నూర్‌లో..

నార్నూర్ : గాంధీ చౌరస్తా వద్ద నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

తలమడుగు: అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భీంపూర్ : నిపానిలో బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నినదిస్తున్న నాయకులు

'పథకాల అమల్లో విశ్రాంత ఉద్యోగుల పాత్ర కీలకం'

ఎదులాపురం, డిసెంబర్ 17: ప్రభుత్వ పథకాల అమల్లో విశ్రాంత ఉద్యోగుల పాత్ర కీలకమని, ఇటీవల జరిగిన సమగ్ర కుటుంబ సర్వేలో వారు అందించిన సహకారం ఎంతో ఉందని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం టీఎన్జీవోస్ భవనంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్ డేను పురస్కరించుకొని విశ్రాంత ఉద్యోగులకు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కలెక్టర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. చిన్నారులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం విశ్రాంత ఉద్యోగులను సన్మానించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, కార్యదర్శి కిష్టయ్య, సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు డాక్టర్ దేవీదాస్ దేశ్‌పాండే, కిష్టారెడ్డి, వైద్యులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

ముథోల్, డిసెంబర్, 17: ముథోల్‌లోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో మంగళవారం జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇక్కడ సంఘం అధ్యక్షుడు మోహన్ రెడ్డి, డాక్టర్ రాజేశ్వర్ రావు, రిటైర్డు ఉద్యోగులు దేవారెడ్డి, శంకర్ ఉన్నారు.

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 17 : పెన్షనర్ల హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పెన్షనర్ల సంఘ భవనంలో నిర్వహించిన జాతీయ పెన్షనర్ల దినోత్సవానికి ఆమె హాజరయ్యారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక, డీటీవో సరోజతో కలిసి కలెక్టర్ జ్యోతిప్రజ్వలన చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు ఎంసీ లింగన్న, ఆర్డీవో రత్న కల్యాణి, ఎస్టీవో రమేశ్ పాల్గొన్నారు.

కుభీర్, డిసెంబర్ 17: పింఛన్ అనేది ప్రభుత్వానికి భారం కాదు బాధ్యత అని కుభీర్ రిటైర్డ్ ఉద్యోగుల పెన్షనర్ల సంఘం సభ్యుడు రిటైర్డ్ ఐసీడీఎస్ జాయింట్ డైరెక్టర్ రాములు, లక్ష్మణ్, మారుతి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సంఘ భవనంలో పెన్షనర్స్ డేను ఘనంగా నిర్వహించారు. అంతకుముందు స్వీట్లు పంచిపెట్టి సంబురాలు చేసుకున్నారు. ఇక్కడ రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులున్నారు.

'విద్యార్థులు ఆరోగ్య సూత్రాలు పాటించాలి'

ఇంద్రవెల్లి, డిసెంబర్ 17 : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు రోజువారీ ఆరోగ్య సూత్రాలు పాటిస్తే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం ధనోరా(బీ) గ్రామంలోని జిల్లా పరిషత్ సెంకడరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆరోగ్య పాఠశాల కార్యక్రమానికి ఆయన హాజర